MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 142 | గురువారం 17 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-






## కాశీ క్షేత్రం..

## ప్రధాని నరేంద్ర మోదీ

# కర్మ భూమి



### అక్కడి నుంచే నరేంద్ర మోదీ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నిక

### వారణాసి--వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్‌లో సీఎం చంద్రబాబు

**(అంకుశం, వారణాసి, సెప్టెంబర్ 17):**

కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్రమోదీ కర్మ భూమి అని సీఎం చంద్రబాబు అన్నారు. కాశీ పుణ్యక్షేత్రం వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు... దేశానికి ఓ లీడర్‌ను అందించిందని వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా గురువారం కాశీలో నిర్వహించిన వారణాసి--వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్, వికసిత్ భారత్... యహీ హమారా సంకల్ప్ హై అంటూ సీఎం ప్రసంగించడంతో పెద్ద ఎత్తున సభికులు చప్పట్లు కొట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జేజేఎం, అమత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం - మిగతా2లో





## పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం



### పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం

### నాడు వైసీపీ నేతలు ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**(అంకుశం, పోలవరం, సెప్టెంబర్ 17):**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్లు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 400 టీఎంసీలు నీటిని వినియోగించుకుని, రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలు తీర్చుకోగలిగే వాళ్ళం - మిగతా2లో

## విశ్వబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ




### వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛను

### అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

### విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతి

**(అంకుశం, విజయవాడ, సెప్టెంబర్ 17):**

రాష్ట్రంలోని విశ్వ బ్రాహ్మణుల సంక్షేమం, సమగ్ర ఆర్థికాభివద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతి తెలిపారు. విజయవాడ తుమ్మల పల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రము లో గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవశిల్పి విరాట్ విశ్వ కర్మ భగవాన్ రాష్ట్ర స్థాయి జయంతోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ, అభివద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతి హాజరై మాట్లాడుతూ... కులవత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వ బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం త్వరలోనే 'ఆదరణ--3' పథకాన్ని పునఃప్రారంభించి ఆధునిక పనిముట్లను అందించనుందన్నారు. సంప్రదాయ వత్తిదారులకు ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి రావడం ద్వారా వారి వత్తి సామర్థ్యం, ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ వత్తిదారులకు 50 ఏళ్లకే పింఛను మంజూరు చేయాలన్న అంశాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లామన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. విశ్వ సష్టికి మూలకారకులు, సాంకేతికతకు మార్గదర్శకులు దేవశిల్పి విరాట్ విశ్వకర్మ భగవాన్ అని పేర్కొన్నారు. సష్టి నిర్మాణంలోనూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలలోనూ విశ్వకర్మల - మిగతా2లో

## 19న విశాఖలో

# ఇళ్ల పట్టాల పండుగ

### 25,880 కుటుంబాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ

### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 17):**



పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం విశాఖ జిల్లాలో ఒకేరోజు 25,880 పేద కుటుంబాల జీవితాల్లో సంతోషం నింపుతోంది. ఈనెల 19వ తేదీన విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు నిర్మించుకున్న 25,880 కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేయనున్నారు. ప్రతి ఒక్కరికి కూడు,గుడ్డ, నీడ తప్పనిసరిగా ఉండాలన్న టీడీపీ సిద్ధాంతానికి అనుగుణంగా 2024లో ఆంధ్రలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ ప్రభుత్వ స్థలాల్లో అభ్యంతరం లేని ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు హక్కులను కల్పించేలా వివిధ రకాల జీవోలను జారీ చేసింది. ఆ జీవోల అమల్లో భాగంగా ఒక్క విశాఖ జిల్లాలోనే 11 మండలాల్లో 25,880 మందికి వారి ఆస్తులపై పూర్తి హక్కులు కల్పిస్తున్నారు. అదే విధంగా రానున్న కాలంలో విజయవాడలోనూ 24 వేల మంది కుటుంబాలకు ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయనున్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 30 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 12 వేల మందికి వారి ఇంటి స్థలాలపై హక్కులు కల్పించారు. మరో 9 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించనున్నారు. యువ మంత్రి లోకేష్ చొరవతో ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 5 వేల కుటుంబాలకు పట్టాలను రెగ్యులరైజ్ చేశారు. విశాఖలో 25,880 మందికి దాదాపు 400 ఎకరాల్లో విస్తరించిన ఉన్న ఇళ్ళ పట్టాలను రెగ్యులరైజ్ చేస్తున్నారు. విశాఖలో జీవో నెంబర్ 296 కింద 22,326 ఇళ్ల స్థలాలకు, జీవో నెంబర్ 388 కింద 613 మందికి, జీవో నెంబర్ 84 కింద 156 మందికి, జీవో నెంబర్ 30 కింద 1842 మందికి, జీవో నెంబర్ 45 కింద 943 మందికి హక్కులు కల్పిస్తున్నారు. విశాఖ రూరల్ మండలంలో అత్యధికంగా 8074 మందికి, ములగాడ మండలంలో 4213 మందికి, గాజువాక మండలంలో 3999 మందికి, గోపాల పట్నం మండలంలో 2,956 మందికి, పెందుర్తి మండలంలో 2,736 కుటుంబాలకు, పెద గంట్యాడ మండలంలో 1694 మందికి, మహరాణిపేట మండలంలో 1228 కుటుంబాలకు మేలు జరుగుతోంది.

అంకుశం
సాయంకాలం దినపత్రిక
గురువారం 17 సెప్టెంబర్ 2026

## టాటా సన్స్‌లో కీలక మలుపు..

టాటా గ్రూప్ భవిష్యత్ నాయకత్వంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌కు మరో ఐదేళ్ల పదవీకాలం ఇవ్వడంతో పాటు కంపెనీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అయితే ఈ రెండు ప్రతిపాదనలను టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా వ్యతిరేకించినట్లు ఎన్‌డీటీవీ ప్రాఫిట్ కథనం పేర్కొంది.

**నోయెల్ టాటా అభ్యంతరం**

టాటా ట్రస్ట్స్ తరఫున బోర్డులో నోయెల్ టాటాకు వీటో హక్కు ఉంది. చంద్రశేఖరన్ కొనసాగింపుతో పాటు లిస్టింగ్ ప్రతిపాదనపై ఆయన అసమ్మతి వ్యక్తం చేసినట్లు సమాచారం. తన వీటో అధికారాన్ని ఉపయోగించి తీర్మానాలను అడ్డుకునేందుకు ప్రయత్నించినా, ఇతర బోర్డు సభ్యుల మద్దతుతో ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు కథనం తెలిపింది.

**ఆర్‌బీఐ ఆదేశాలతో లిస్టింగ్**

టాటా సన్స్ లిస్టింగ్ అంశం కొంతకాలంగా పెండింగ్‌లో ఉంది. ఆర్‌బీఐ తాజాగా కంపెనీ లిస్టింగ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించింది. 2022లో టాటా సన్స్‌ను 'అప్పర్ లేయర్' ఎన్‌బీఎఫ్‌సీగా ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో మూడేళ్లలోగా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాల్సిన నిబంధన ఏర్పడింది.

**చంద్రశేఖరన్ పదవీకాలం**

చంద్రశేఖరన్ 2017 ఫిబ్రవరిలో టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2022లో ఆయనకు రెండోసారి ఐదేళ్ల పదవీకాలం లభించింది. అది 2027 ఫిబ్రవరి 20తో ముగియాల్సి ఉంది. అయితే మరోసారి బాధ్యతలు చేపట్టబోనని ఆయన ఈ ఏడాది ఆగస్టులో బోర్డుకు తెలియజేశారు.

**మళ్లీ నాయకత్వంపై మలుపు**

టాటా గ్రూప్‌లో వ్యాపారాల పనితీరు, మూలధన కేటాయింపుపై నోయెల్ టాటా ఆందోళనలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఎయిరిండియా, టాటా డిజిటల్ అంశాలు చర్చకు వచ్చాయి. దీంతో చంద్రశేఖరన్ వారసుడి ఎంపికపై టాటా ట్రస్ట్స్ కసరత్తు ప్రారంభించింది. ఇప్పుడు బోర్డు నిర్ణయంతో ఆ వ్యవహారం మరో మలుపు తిరిగింది.

**ఏజీఎంలో తొలిసారి అంతరాయం**

ఆగస్టులో జరిగిన టాటా సన్స్ వార్షిక సర్వసభ్య సమావేశం కూడా అనూహ్యంగా వాయిదా పడింది. తగినంత కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. టాటా సన్స్ చరిత్రలో ఇలాంటి ఘటన ఇదే తొలిసారి. సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు సంబంధించిన పరిమితులు ఈ పరిణామానికి కారణమయ్యాయని సమాచారం.

## మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలే



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..




తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జేఈఈ మెయిన్-2027 తేదీలు వచ్చేశాయి!



దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ - 2027 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. విద్యార్థుల సౌలభ్యం కోసం పరీక్షల తేదీలను ముందస్తుగానే ప్రకటించింది. వచ్చే ఏడాది కూడా ఈ పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్ - 2027 మొదటి విడత పరీక్షలు జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. ఏప్రిల్ నెలలో నిర్వహించే రెండో విడత పరీక్షా తేదీలను ఎన్‌టీఏ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ పరీక్షలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. జేఈఈ మెయిన్‌తో పాటు మరికొన్ని కీలక పరీక్షల తేదీలను కూడా ఎన్‌టీఏ వెల్లడించింది. దీని ప్రకారం, యూజీసీ నెట్ (ఖ+జ చీజు) పరీక్షను 2026 డిసెంబర్ 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే, కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (జఖజు-ౡా+) - 2027 పరీక్షలను మార్చి 1 నుంచి 5, 8, 12 నుంచి 20, 24, 25 తేదీల్లో జరపనున్నట్లు తెలిపింది. పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించడం వల్ల విద్యార్థులు తమ సన్నద్ధతను మరింత ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు వీలవుతుంది.

## వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వారణాసిలో నిర్వహించిన 'కాశీ–వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో ఆయన తన వాగ్ధాటితో సభికులను ఉత్తేజపరిచారు. ప్రధాని మోదీ పాలన, దార్శనికత, దేశానికి అందిస్తున్న సేవలను వివరిస్తూనే, ఆంధ్రప్రదేశ్‌తో కేంద్ర ప్రభుత్వ బంధాన్ని బలంగా చాటిచెప్పారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించకముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనను ప్రత్యేకంగా అభినందించడం, ప్రసంగం ముగిశాక "వెరీ వెల్... వెరీ వెల్" అంటూ ప్రశంసించడం సభలో అందరి దృష్టినీ ఆకర్షించింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని హర హర మహాదేవ్ అంటూ ఆధ్యాత్మిక కోణంలో ఆరంభించడం విశేషం.

**ఎఖా మంత్రం.. సరికొత్త నినాదం**

ప్రధాని మోదీ ప్రస్థానాన్ని వివరిస్తూ చంద్రబాబు 'ఎఖా' అనే సరికొత్త మంత్రాన్ని ఆవిష్కరించారు. "ఎ అంటే మోదీ జన్మస్థలమైన వాద్‌నగర్, ఖ అంటే ఆయన కర్మభూమి అయిన కాశీ, ౘ అంటే ఆయన జన్మించిన సెప్టెంబర్ 17. ఈ 'ఎఖా' మంత్రం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది. సానుకూల దృక్పథంతో కృషి చేస్తే ఎవరైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మోదీ నిరూపించారు" అని చంద్రబాబు అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి, రైల్వే స్టేషన్‌లో టీ అమ్ముతూ, కష్టపడి చదువుకుని దేశ ప్రధాని స్థాయికి ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**అభివృద్ధి, సంక్షేమంలో మోదీ మార్క్**

మోదీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "మోదీ పాలనలో 25 కోట్ల మంది బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, 12 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు, 4 కోట్ల మందికి గృహ వసతి కల్పించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించాలన్నది ఆయన కల. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు" అని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో 140 కోట్ల మంది ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా, 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

**ఆత్మనిర్భర భారత్ నుంచి సాంకేతికత వరకు**

రక్షణ రంగంలో భారత్ సాధించిన ప్రగతిని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ నేడు మనమే సొంతంగా తయారు చేసుకుంటున్నాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సెమీకండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీ వరకు అన్నింటిపైనా అవగాహన ఉన్న ఏకైక నేత మోదీ" అని కొనియాడారు. స్టార్టప్‌ల ద్వారా యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదిగిందని, మహిళా సాధికారతకు -బేటీ బచావో- నుంచి -లఖ్‌పతి దీదీ- వరకు అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు.

**కాశీలో బాలాజీ ఆలయానికి స్థలం ఇవ్వండి**

తన ప్రసంగంలో భాగంగా ఆయన అయోధ్య రామజన్మభూమి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య వివాదాన్ని ప్రధాని నరేంద్ర మోదీ పరిష్కరించి, రామ మందిర కలను సాకారం చేశారని చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి "నేను చెప్పింది నిజమే కదా?" అని ప్రశ్నిస్తూ, అందరితో "జై శ్రీరామ్" అని గట్టిగా నినాదాలు చేయించారు. దీంతో వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ ఒక్కసారిగా ఆ నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. "నేను పవిత్రమైన తిరుమల శ్రీ బాలాజీ కొలువైన నేల నుంచి వచ్చాను. ఈ చారిత్రక కాశీ నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనుకుంటున్నాం. దీని కోసం 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరుతున్నాను" అని అన్నారు. ఈ ప్రకటనకు సభికుల నుంచి భారీ స్పందన లభించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం చరిత్రాత్మకమని, వారసత్వ సంపదను కాపాడుతూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం మోదీకే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు.

**ఏపీకి అండగా ఎన్డీఏ**

ఎన్డీఏ కూటమి బంధం విడదీయరానిదని చంద్రబాబు స్పష్టం చేశారు. "అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం మాకు అండగా నిలిచింది. సహకార సమాఖ్య స్ఫూర్తి మాకు కేవలం నినాదం కాదు, అది మా రోజువారీ అనుభవం. మేం కలిసే ఉన్నాం, భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం. మన ఐక్యతే దేశానికి బలం" అని పునరుద్ఘాటించారు. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం దేశానికి లభించిన గొప్ప అదృష్టమని, ఆ నాయకుడే నరేంద్ర మోదీ అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగానికి సభికులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు.

## కాశీ క్షేత్రం.. ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి

-మొదటిపేజీ తరువాయి

ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివద్ధి--సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు. కలగా ఉండే రామ మందిర నిర్మాణాన్ని నరేంద్ర మోదీ నిజం చేశారు. 25 ఏళ్ల పాటు కంటిన్యూగా పాలనలో ఉండడం మామూలు విషయం కాదు అని పేర్కొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

పాత్ర అత్యంత ప్రాధాన్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎక్స్--అఫిషియో సెక్రటరీ టు గవర్నమెంట్ ఎస్. సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎ. మల్లికార్జున, కుమ్మరి శాలివాహన చైర్మన్ పేరేపి ఈశ్వర్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ భీమశంకర్, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ గౌరవ డైరెక్టర్లు, ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు దేవశిల్పి విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ముందుగా అతిథులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## పోలవరం పూర్తి చేస్తాం..
## ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

అని అన్నారు. ప్రస్తుతం ఈసిఆర్ఎఫ్ డ్యామ్ కు సంబంధించి గ్యాప్--1 నిర్మాణ పనులు 49 శాతం, గ్యాప్--2 పనులు 43 శాతం పూర్తి చేశాం. రైట్ కనెక్టివిటీస్ పనులు ఈ నెలాఖరు నాటికి, లెఫ్ట్ కనెక్టివిటీస్ పనులు నవంబర్ నాటికి పూర్తి కానున్నాయి. ఈసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం పెట్టారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి,ఎడమ గట్ల అనుసంధాన పనులు జరుగుతున్నాయి. 2024 జూన్ తరువాత 10,491 ఎకరాల భూసేకరణ చేసి, నిర్వాసితులకు 2,250 కోట్ల పరిహారాన్ని అందించాం. గత 5 ఏళ్ళ పాలనలో ఒక్క ఎకరం భూమి సేకరించలేదు, నిర్వాసితులకు ఒక్కరూపాయి పరిహారం అందించలేదు. కేంద్రం ఇచ్చిన 3850 కోట్ల రియంబర్స్‌మెంట్ నిధులను సైతం ప్రాజెక్టుకు గానీ, నిర్వాసితులకు గానీ ఖర్చుచేయకుండా దారిమళ్ళించారు. కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసి నీళ్లు విడుదల చేసి దశాబ్దాల కల నెరవేర్చాం. రానున్న 3 ఏళ్లలో 35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యం పెట్టారు. వచ్చే 3 ఏళ్ళు ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను తీసుకొస్తాం అని మంత్రి వెల్లడించారు.

## ఏడుపు తెప్పిస్తున్న ఎర్ర బస్సు..!!

-మొదటిపేజీ తరువాయి

వెళ్లిపోతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో సమయానికి కళాశాలకు చేరుకోలేక గంట ఆలస్యంగా తరగతులకు హాజరయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, విలువైన పాఠ్య సమయాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సాయంత్రం 5 గంటలకు తరగతులు ముగిసిన అనంతరం బోరంపల్లి కళాశాల సమీపంలోని బస్టాప్‌లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని విద్యార్థులు చెబుతున్నారు. రద్దీగా ఉన్న బస్సులు ఆపకపోవడంతో తదుపరి బస్సు కోసం 6 నుంచి 7 గంటల వరకు వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. గంటల తరబడి బస్టాప్‌లో నిలబడటం వల్ల అలసటకు గురవుతున్నామని, ఇంటికి చేరుకునే సమయానికి చదువుకునే సమయం కూడా తగ్గిపోతోందని పేర్కొంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రయాణ అవసరాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, కళాశాల ప్రారంభం, ముగింపు సమయాలకు అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. పది కిలోమీటర్ల దూరం.. గంటల నిరీక్షణ ఎందుకు? అనే ప్రశ్న విద్యార్థుల నుంచి వినిపిస్తోంది. విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోవడం కేవలం ప్రయాణ సౌకర్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాకుండా వారి విద్యా ప్రగతికి సంబంధించిన విషయమని తల్లిదండ్రులు, కళాశాల వర్గాలు పేర్కొంటున్నాయి. బస్టాప్‌లలో బస్సులు నిలిపేలా డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టమైన సూచనలు ఇవ్వడంతో పాటు, విద్యార్థుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులను ఏర్పాటు చేస్తే సమస్యకు తక్షణ పరిష్కారం లభించే అవకాశం ఉంది. కళాశాల వేళల్లో ఉదయం, సాయంత్రం పల్లె వెలుగు బస్సులతో పాటు అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో స్టూడెంట్ బస్సు పాసులను అనుమతించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. కళ్యాణదుర్గం--బోరంపల్లి మధ్య ప్రత్యేక పల్లె వెలుగు బస్సులను నడపడం, లేదా ప్రస్తుతం నడుస్తున్న సర్వీసులను బస్టాపుల్లో అవసరాలకు అనుగుణంగా ఆపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. దీనివల్ల విద్యార్థులు సమయానికి తరగతులకు హాజరు కావడంతో పాటు, సాయంత్రం త్వరగా ఇళ్లకు చేరుకుని చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని అంటున్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సంబంధిత ఆర్టీసీ, విద్యాశాఖ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేస్తున్నాయి. చిన్నదూర ప్రయాణ సమస్యను పరిష్కరించేందుకు తీసుకునే ఒక నిర్ణయం వందలాది మంది విద్యార్థుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ అనంత నే లక్ష్యం..!!

**అనంతపురం** ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవా' ర్యాలీలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులు, సిబ్బంది స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పరిశుభ్రతపై టవర్ క్లాక్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, వికసిత భారత్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 30రోజులపాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి 3వ శనివారం విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టేలా చూస్తున్నారన్నారు. ఒక్కో శనివారం ఒక్కో థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కోటి 85లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే దాన్ని తీసివేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల ఉండిపోయిందని.. దీనిని పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 2లక్షల టన్నుల చెత్త తీసివేశామని.. త్వరలోనే మిగిలింది కూడా తీసి వేసి ఇక్కడ ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మిగిలిన స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నా.. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. నా ఇల్లు, నా వీధి, నా నగరం, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా ఉండాలనేది ప్రతి ఒక్కరిలో ఉంటేనే స్వచ్ఛ భారత్ సాధ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తమ పిల్లలకు కూడా నేర్పించాలన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు

-- లిజిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజలు సహకరించి అపశృతులు లేకుండా శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ముగించాలని సూచనలి

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 17** అనంతపురం జిల్లాఅనంతపురం నగరంలో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టామని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు... మరీ ముఖ్యంగా యువత పోలీసులతో సహకరించాలని కోరారు. ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో అనంతపురం పోలీస్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తులో భాగంగా పోలీసు సిబ్బందితో పాటు అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. క్రమ పద్ధతిలో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని, సకాలంలో నిమజ్జన ప్రక్రియ జరిగేందుకు కమిటీల తరపున వాలంటీర్లను నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శోభాయాత్ర ప్రాంభం నుండే తగు జాగ్రత్తలు తీసుకుని ఇతరులకు ఇబ్బంది కల్గకుండా నగర పోలీసులు సూచించిన రూట్లలో కొనసాగాలన్నారు. బాణసంచా కాల్చడం చేయరాదన్నారు. అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై ప్రత్యేక నిఘా ఉంచామని... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు పాల్గొనే ప్రదేశాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. నిమజ్జనం ప్రదేశాలలో వద్ద పోలీసు సిబ్బందితో పాటు ఈతగాళ్లను, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని, ఫైర్ సర్వీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నార

లి లి18.09.2026 తేదీన వినాయక విగ్రహాల నిమజ్జనం



ఊరేగింపు సందర్భంగా అనంతపురము నగరంలో నిర్ణయించిన రూట్ మ్యాప్ ఇదే...

లి లిరూట్ నెం.1:

తాడిపత్రి బస్ స్టాండ్ -- బసవన్నకట్ట - సూర్యనగర్ సర్కిల్ - సప్తగిరి సర్కిల్ వీటితో పాటుగా జీమీఖ, కలెక్టరేట్ వైపు వచ్చే విగ్రహాలు కూడా సంఘమేష్ సర్కిల్ మీదుగా సూర్య నగర్ సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, సప్తగిరి సర్కిల్ చేరుకుంటారు. అలాగే హౌసింగ్ బోర్డు, విద్యుత్ నగర్ సర్కిల్, నాయక్ నగర్, ఆదర్శ నగర్ వైపు విగ్రహాలు, అశోక్ నగర్, సాయి నగర్ ల ద్వారా నేరుగా సప్తగిరి సర్కిల్ వద్ద జాయిన్ అవుతారు.

రూట్ నెం.2లి :

ఒకటవ రోడ్డు నుండి ఆరవ రోడ్డు వరకు మరియు రామచంద్ర నగర్ వైపు నుండి వచ్చే విగ్రహాలు సైఫుల్లా ఫ్లై ఓవర్ బ్రిడ్జ మీదుగా శ్రీకంఠం సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, చీ= సర్కిల్, టవర్ క్లాక్, ాజ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీదుగా నడిమివంక చేరుకుంటారు.

రూట్ నెం.3:లి

రుద్రంపేట, రామ్ నగర్, లక్ష్మినగర్, శ్రీంగర్ కాలనీ ల వైపు నుండి వచ్చే విగ్రహాలు రామ్ నగర్ ఫ్లై ఓవర్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్, తెలుగుతల్లి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద జాయిన్ అవుతారు.

**లినిమజ్జన ప్రదేశాలు :**

ఆత్మకూరు మండలం, పంపనూరు ఎచీూా కెనాల్ వద్ద (4 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి అక్కమ్మ గార్ల గుడి వద్ద గల చెక్ డ్యామ్ వద్ద (4 అడుగుల లోపు ఎత్తు కలిగిన విగ్రహాలు) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి న్యూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ వద్ద (4 అడుగుల లోపు ఎత్తు కలిగిన విగ్రహాలు). గణేష్ నిమజ్జనం నేపథ్యంలో...నగరంలో ట్రాఫిక్ మళ్లింపులి లి

అనంతపురం నగరవాసులకు మరియు బయట నుంచి వచ్చు వాహనదారులకు తెలియజేయడమేమనగా ...

రేపటి దినము అనగా 18/09/2026 వ తేదీ ఉదయం నుండి 6.00 నుండి 19/09/2026 ఉదయం 6.00 గంటల వరకు గుత్తి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు మిర్చి యార్డ్, మీదుగా ఆర్టీసీ బస్టాండు వైపు వెళ్లాలి

తాడపత్రి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వెళ్లాలి

కళ్యాణదుర్గం, బళ్లారి, రుద్రంపేటలి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు తపోవనం మీదుగా తడికలేరు,గుత్తి రోడ్,మిర్చి యార్డ్, మీదుగా వెళ్ళవలసిందిగా తెలపడం అయినది.

కావున వాహనదారులు అందరూ సహకరించాలని ఎస్పీ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# సేవా మార్గంలో తండ్రి మించిన కొడుకు...
# కొడుకుని మించిన తండ్రి- కొడుకు మంత్రి సుభాష్, తండ్రి సత్యం

మానవత్వానికి చిరునామా మంత్రి కుటుంబం

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా.. తండ్రి కొడుకులు

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 17:** మానవత్వం, సేవాభావం, దాతృత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. కష్టం అని తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న మంత్రి సుభాష్, ఐదుగురు బాధితులకు మొత్తం రూ.1,10,000 ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా నిలస్తూ ప్రజాసేవను రాజకీయాలకు అతీతంగా భావిస్తున్న మంత్రి సుభాష్, ప్రభుత్వం తనకు అందించే మొత్తం జీతంతో పాటు స్వంత నిధులను వెచ్చిస్తూ నిరుపేదల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతున్నారు. ఏ కుటుంబంలో కష్టం వచ్చినా కన్న కొడుకులా స్పందిస్తూ, మానవత్వమే తన రాజకీయాల మూలమంత్రంగా ముందుకు సాగుతున్నారు. కులం, మతం, పార్టీ అనే భేదాలు లేకుండా కష్టం, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుని స్థానిక వైఎస్ఆర్ నగర్‌కు చెందిన గంధం అబ్బులు ఇన్ఫెక్షన్ కారణంగా కాలు తొలగించాల్సి రావడంతో చక్రాల కుర్చీకే పరిమితమయ్యారు. ఆయన పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సుభాష్ వెంటనే స్పందించి రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే పట్టణంలోని మూడో వార్డుకు చెందిన దుర్గాప్రసాద్ అనే ప్రమాద బాధితుడికి రూ.15,000 ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు. ఇక తన పర్యటనలో భాగంగా రామచంద్రపురం రూరల్ మండలం ఉట్రుమిల్లి గ్రామంలో కుమారుడిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న వేమగిరి జ్యోతి కుటుంబానికి రూ.25,000 అందించి మానవతా భరోసా కల్పించారు. అదే గ్రామానికి చెందిన ఉండ్రాచలపు రమేష్ ఇంటి నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో ఆయనకు రూ.30,000 సహాయం చేశారు. అలాగే ప్రమాదవశాత్తు కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతున్న ఉండ్రాచలపు వీరేష్ కు రూ.10,000 ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఈ విధంగా మొత్తం రూ.1.10 లక్షలు ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్, కష్టాల్లో మీకు నేనున్నాను అనే సందేశాన్ని మరోసారి ప్రజలకు



చాటిచెప్పారు.

మంత్రి సుభాష్ సేవా ప్రస్థానం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రారంభమైనది కాదు. ప్రజా ప్రతినిధిగా మారకముందే గత పదిహేనేళ్లుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఈ సేవా స్ఫూర్తికి మూలం ఆయన తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం. సమాజం పట్ల ఉన్న బాధ్యతతో ఆయన ఆధ్వర్యంలో స్థాపించబడిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా వందలాది మంది నిరుపేద విద్యార్థులకు విద్యా సహాయం అందుతోంది. అనేక మంది విద్యార్థులను దత్తత తీసుకుని కేజీ నుంచి పీజీ వరకు చదివించడం, మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి కల్పించడం, ప్రజారోగ్య పరిరక్షణ కోసం కంటైనర్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలు నిర్వహించడం, డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు నిధులు సమకూర్చడం వంటి అనేక సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి.

తండ్రి వాసంశెట్టి సత్యం చూపిన సేవా మార్గంలోనే మంత్రి సుభాష్ ముందుకు సాగుతూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సహాయం అందించడం రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల్లో అపారమైన విశ్వాసాన్ని పెంచింది. మాకు కష్టం వస్తే ఆదుకునే కుటుంబం ఉంది అనే భరోసా ప్రజల్లో ఏర్పడటమే వారి సేవా కార్యక్రమాల గొప్పతనానికి నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు.రామచంద్రపురం నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యంలాంటి సేవాభావం కలిగిన నాయకులే సమాజానికి అవసరమని ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మానవత్వాన్ని రాజకీయాల కంటే గొప్పగా భావించే ఈ తండ్రి- కొడుకులు ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు.

## రైతులను ఆదుకోండి,చెరువులకు నీళ్ళు అందించండి

జిల్లాలోని త్రాగునీటి కొరత తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

పశువులకు పశుగ్రాసం, త్రాగునీటి వసతి కల్పించండి

కరువు నెలకొన్న పరిస్థితుల్లో ఉపాధిహామీ పనిదినాలు పెంచి ప్రతి ఒక్కరికి పని కల్పించండి

జిల్లా కలెక్టర్ ని కోరిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

**అంకుశం న్యూస్ ఉరవకొండ - సెప్టెంబర్ 17 :** ఎల్ నినో' ప్రభావం మరియు వర్షాభావం కారణంగా అనంతపురం జిల్లాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ని కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసి వెంటనే పరిష్కరించాలని కోరారు.సెప్టెంబర్ రెండవ వారం దాటినప్పటికీ తగినంత వర్షపాతం నమోదు కాక బోరుబావులు ఎండిపోతున్నాయని, వర్షాలు లేకపోవడం వల్ల భూగర్భ జలమట్టాలు పూర్తిగా పడిపోయి తాగునీరు మరియు సాగునీటి విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంటలు ఎండిపోతుండటంతో రైతులు తమ పెట్టుబడులను కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ముఖ్యంగా పశువులకు మేత మరియు తాగునీరు లభించక పశువులు మరణిస్తున్నాయని కావున వెంటనే జిల్లాలోని అన్ని చెరువులను నీటితో నింపాలని కోరడం జరిగింది. చెరువులకు నీళ్లు అందించడం ద్వారా కాస్తోకూస్తో రైతులను ఆదుకోవడమే కాకుండా పశువులకు త్రాగడానికి నీరు దొరికే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం చొరవ చూపి యుద్ధ ప్రాతిపదికన దాణా కేంద్రాలను ఏర్పాటు చేసి పశుగ్రాసాన్ని ప్రతి గ్రామానికి అందించాలని ప్రతి గ్రామంలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసి వాటిని నీటితో నింపి పశువుల దాహార్తిని కూడా తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ముఖ్యంగా ఉరవకొండ,గుంతకల్లు నియోజకవర్గాలలోని చెరువులకు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీళ్లు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని,దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి రాయితీలు అందించాలి.అలాగే రైతుల బ్యాంక్ రుణాలను మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ విన్నవించారు.జిల్లాలోని కరువు కారణంగా ఈ ఏడాది వ్యవసాయ పనులు ఏమీ లేక కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఉపాధి హామీ పథకం కింద అదనపు పని దినాలను



కల్పించాలని,ప్రస్తుతమున్న పని దినాలకు అదనంగా ప్రతి కుటుంబానికి మరో 50 రోజుల పనిని కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబంలోని ప్రతి వ్యక్తికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా జాబ్ కార్డును జారీ చేయాలని ఎమ్మెల్సీ కలెక్టర్ ని కోరారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొనే దిశగా చేపట్టవలసిన చర్యలపై జిల్లా సమీక్ష సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉందని కలెక్టర్ వెంటనే డిఆర్సి మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సమస్యలను పరిష్కరించే దిశగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ తెలిపారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన మంత్రి సతీ మణి శ్రీ మతి త్రివేణి



**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబర్ 17** ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆయన కార్యాలయ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం. తాడిమర్రి మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి, శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, గంగులకుంట గోపాల్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులకు చీరలను పంపిణీ చేశారు.

## మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 17:** రంగంపేట మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ముందుగా విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. రంగంపేట ఎంపిడిఓ కార్యాలయంలో రంగంపేట మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొని, అనపర్తి నియోజకవర్గంలో, రంగంపేట మండలంలో వివిధ శాఖల ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు వివరించిన అనంతరం సెప్టెంబర్ 23 తేదీతో పదవికాలం పూర్తి అవుతున్న రంగంపేట మండల ఎంపీపీ శ్రీమతి రిమ్మలపూడి శ్రీదేవి, రంగంపేట మండల జడ్పీటీసీ పేపకాయల రాంబాబు, మండల ఎంపీటీసీ లను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తో పాటు ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్,అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, రంగంపేట మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎస్.ఎల్. ఈరలక్కప్ప

?వధూవరులను ఆశీర్వదించిన ఈరలక్కప్ప

?వివాహానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నేతలు



**మడకశిర, సెప్టెంబర్ 17 (అంకుశం న్యూస్):** మడకశిర పట్టణంలోని శివాలయంలో గురువారం నిర్వహించిన వివాహ వేడుకకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప హాజరయ్యారు. ఆర్. అనంతపురం ప్రాంతానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగాధర్ సోదరి వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు హాజరైన ఈరలక్కప్పను కుటుంబ సభ్యులు, నాయకులు ఆత్మీయంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీరాములు, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, ఆర్. అనంతపురం మాజీ సర్పంచ్ అంజినమ్మ, గంగాధర్, రామకృష్ణ, రమేష్‌తో పాటు స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుల రాజకీయాలను, దోపిడి రాజకీయాలను, తరిమి కొట్టాలి.

**బహుజన ప్రజల నుంచే ముఖ్యమంత్రి ని చేద్దాం!**
**డాక్టర్ పోతుల నాగరాజు**




**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 17** రాష్ట్రంలో కుల రాజకీయాలు దోపిడి రాజకీయాలను తరిమికొట్టేందుకు బలహీనవర్గాలందరూ ఏకమవాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పోతుల నాగరాజు పిలుపునిచ్చారు2014 రాష్ట్ర విభజన తరువాత బహుజన ప్రజల పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో దయనీయంగా తయారు అయ్యింది. వీరి ఓట్ల తో అధికారం లోకి వచ్చిన పార్టీలు తిరిగి బహుజన ప్రజలను అన్ని విధాలుగా అణచి వేస్తూ, వారి మీద ఆధిపత్యం చెలయిస్తూ, వారి మధ్య చిచ్చు పెడుతూ, వారికి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను దక్కకుండ కుట్రలు చేస్తున్నారు. అందుకే బహుజన సమాజం కు అన్ని రంగాలలో అణచి వేత జరుగుతుంది. వీటికి కారణం కేవలం జనాభా లో 3, 4 శాతం ఉన్న కులాలు అధికారం గుప్పిట్లో పెట్టుకొని వారి సామజిక వర్గాల అభివృద్ధి కోసం పాలన చేస్తూ, ఆర్థిక వనరుల మీద, ప్రకృతి వనరుల మీద, పట్టుసాదించారు. దేనికి కారణం బహుజన ప్రజల ఓట్ల తో అధికారం లోకి వచ్చిన తరువాత ఇలా దోపిడికి, అక్రమాలకు రాష్ట్రము లో రాచ బాట వేసుకొని ప్రతి అభివృద్ధి లో కేవలం వారు వారి బంధువులు, వారికి పెట్టుబడులు పెట్టిన వారికీ మాత్రమే ప్రయోజనం పొందే విధంగా పాలనా ఉంది. వారికీ అధికారం లో వాటా లేదు, పరిశ్రమలలో వాటా లేదు, ప్రకృతి సంపద లో వాటా లేదు, కార్పొరేట్ రంగంలో వాటా లేదు, మీడియా, సినిమా రంగం ఇలా అన్నిటి మీద పట్టు సాధించిన వీరు రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఉచిత విద్యా కానీ వైద్యం కానీ, ఉపాధి కానీ, ఉద్యోగాలు కానీ, అధికారం లో వాటా కానీ దక్క కుండా కుట్ర పూరిత మైన రాజకీయాలు చేస్తున్నారు. అందుకే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో సామజిక న్యాయం కోసం, రాజ్యాధికారం కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరిని ఒక వేదిక మీదకు తీసుకొని వచ్చి 2029 ఎన్నికలలో బహుజన ప్రజల ఆత్మగౌరవం కోసం, రాజ్యాధికార సాధనే ధ్యేయంగా ప్రజా సంఘాల, కుల సంఘాల, రాజకీయ పార్టీ ల, సోషల్ మీడియా ప్రతి నిధులను, విద్యా వంతుల ను, ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,మహిళ నాయకులను ఐక్యం చేసే అజెండా తో డిసెంబర్ లో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యామ్నాయం రాజకీయాలు బహుజన సమాజం నడుపు తుంది. 2029 లో ఆంధ్రప్రదేశ్ లో బహుజన ప్రజల నుంచి ముఖ్యమంత్రి అవుతారు అని డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోపు పూర్తి చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌లి**
**ఏపీ సీఈఓ వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**



**అంకుశం న్యూస్అనంతపురం,సెప్టెంబర్17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (జజూూ) ఎం.వివేక్ యాదవ్ అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో అనంతపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి. జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న ఎన్నికల సన్నద్ధత, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్ - ూ×=) ప్రక్రియ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం మరియు ఎన్నికల హింస కేసుల విచారణ పురోగతిని సీఈఓకి జిల్లా కలెక్టర్, ఎస్పీ జగదీష్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఉ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం సంబంధించి హియరింగ్ కొరకు పెండింగ్ దరఖాస్తులు జిల్లాలో ప్రస్తుతం 23,904 దరఖాస్తులు (దాదాపు 6.24 శాతం) పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని రాబోయే 5 రోజుల్లోగా పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. స్పష్టంగా లేని ఫోటోల స్థానంలో స్పష్టమైన ఫోటోలు అప్లోడ్ చేసే ప్రక్రియ దీూా (బూత్ స్థాయి అధికారులు) మరియు జు=ూ (ఎన్నికల నమోదు అధికారులు)ల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రోజువారీగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. బిఎల్వోల వద్ద సుమారు 21.77 శాతం పెండింగ్ ఉందని, వీటిని క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు ప్రతిరోజూ దాదాపు 1 నుండి 1.5 లక్షల ఎంట్రీలను పరిశీలిస్తూ త్వరితగతిన ముగింపునకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫారమ్ 6 (కొత్త ఓటరు నమోదు), ఫారమ్ 7 (తొలగింపులు), ఫారమ్ 8 (సవరణలు) కలిపి మొత్తం 19,000 వరకు దరఖాస్తులు వచ్చాయని, రోజువారీగా దాదాపు 3,000 కొత్త చేరికలు నమోదవుతున్నాయని తెలిపారు. రాబోయే 4 నుండి 5 రోజుల్లో ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుందని వివరించారు. జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ అసాధారణంగా అత్యధిక చేరికలు లేదా తిరస్కరణలు నమోదు కాలేదని, అంతా రాష్ట్ర సగటు పరిధిలోనే ఉందని స్పష్టం చేశారు. ఏదైనా నిర్దిష్ట బూత్‌లో అత్యధిక తిరస్కరణలు కనిపిస్తే వాటిని స్వయంగా క్షేత్రస్థాయిలో రీ-వెరిఫై చేస్తామని చెప్పారు. ఎన్నికల హింసాత్మక కేసులు - న్యాయ విచారణ కేసుల వివరాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ వివరిస్తూ 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మరియు పోలింగ్ అనంతర హింసాత్మక ఘటనలకు సంబంధించి జిల్లాలో మొత్తం 7 కేసులు నమోదయ్యాయని, మొత్తం 7 కేసులలో 6 కేసులపై దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇవి ప్రస్తుతం గౌరవ న్యాయస్థానంలో విచారణ (ఁతీఖుశ్రీ ఁష్రవ) దశలో ఉన్నాయి. ఈ కేసుల విచారణను పోలీసులు ఎప్పటికప్పుడు ఫాలో-అప్ చేస్తూ ముగింపునకు తీసుకువస్తున్నారనీ, మిగిలిన 1 కేసు పోలీసు విచారణలో తప్పుడు (ఖీఙశ్రీంవ/వీఅఙఖువ శీట ఖీఙష్) కేసుగా తేలిందని, రద్దు నిమిత్తం కోర్టుకు నివేదించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా జిల్లాలోని అన్ని ప్రక్రియలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పూర్తి పారదర్శకతతో పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ వివరించారు.

# విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి పాలన

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత







**అంకుశం ప్రతినిధిపెనుకొండ,సెప్టెంబర్, 17:** సువర్ణ లంకా నగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేతి వృత్తుదారులకు ఆర్థిక మేలు కలిగేలా పథకాలు రూపొందిస్తూ, అభినవ విశ్వకర్మగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు ఆద్యుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం సత్యయుగంలో దేవతల నివాసానికి స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివసించిన మయసభను విశ్వకర్మ నిర్మించారన్నారు. విశ్వకర్మ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. చేతి వృత్తుదారులకు సీఎం చంద్రబాబు అండగా ఉంటూ, గీత, వడ్డెర, చేనేత, ఇతర వృత్తులకు ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. అభినవ విశ్వకర్మ సీఎం చంద్రబాబు అని కొనియారు. తెలంగాణాలోని సైబరాబాద్ నగరం నిర్మించడమే కాకుండా రాజధాని అమరావతి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించేలా పోలవరం సహా పలు సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం నిలిపేలా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహనీయుల జయంతులను రాష్ట్ర పండగలుగా నిర్వహిస్తున్నారు. విశ్వకర్మ జయంతిని కూడా రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 17:** విశ్వకర్మ జయంతి సందర్భంగా రంగంపేట మండలం రంగంపేటలో శ్రీ విరాట్ విశ్వకర్మ మరియు గాయత్రి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్,అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, రంగంపేట మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ అభివృద్ధికి ఆర్డిటి కృషి

**పెనుకొండలో క్రీడా సంస్కృతికి సుదీర్ఘ చరిత్ర ఉందిలి**
**మచ్చా రామలింగారెడ్డి చైర్మన్, క్రికెట్ అభివృద్ధి కమిటీ, =ఙ**





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 17** జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఆర్డిటి సంస్థ మాంఛో ఫెర్రర్ విశేషంగా కృషి చేస్తున్నారని క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగాఉమ్మడి అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా క్రికెట్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆర్డిటి రూరల్ గ్రామీణ హంట్ పేరుతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ ఆర్డిటి పిలుపునిచ్చారుగ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ ప్రతిభావంతులను గుర్తించి, వారిని తీర్చిదిద్ది, వారికి మద్దతునిచ్చే లక్ష్యంతో 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (=ఙ) చేపట్టిన 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' కార్యక్రమం, అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో సెప్టెంబర్ 16, 2026న ప్రారంభమైంది. ఈ ఎంపిక కార్యక్రమంలో =ఙ క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చ రామలింగ రెడ్డి, పెనుకొండ వీజూూ మరియు ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, పెనుకొండ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ూాచీ ప్రసాద్, సెలెక్టర్లు సి. వెంకటేష్, యోగానంద మరియు విజయ్ రాజు, =ఙ కోఆర్డినేటర్ ప్రవీణ్, కోచ్ ముద్దాసిర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డిమాట్లాడుతూ, మొత్తం 83 మంది క్రీడాకారులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని తెలిపారు. అనంతపురంలో శిక్షణా శిబిరాలు మరియు మ్యాచ్‌లను నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రతిభను వెలికితీసి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి =ఙ కట్టుబడి ఉందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పెనుకొండలో క్రీడలకు ఎప్పటి నుంచో మంచి సంస్కృతి ఉందని, ప్రస్తుతం క్రీడాకారులు హైస్కూల్ వద్ద ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతపురంలో క్రీడల అభివృద్ధికి =ఙ ఎంతో కృషి చేస్తోందని పెనుకొండ వీజూూ రాఘవయ్య అన్నారు. క్రీడల పట్ల ఎంతో ఆసక్తి ఉన్న మోంచో ఫెర్రర్, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ 'టాలెంట్ హంట్' ఒక గొప్ప కార్యక్రమమని ఆయన కొనియాడారు. ఎంపిక ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

## మైనార్టీల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీ సంక్షేమ కమిటీ.**



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:17:** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్,కమిటీ సభ్యులు,ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్,సుందరపు విజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఇసాక్ భాషా,వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష,మైనార్టీ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం మైనార్టీలతో పాటు వివిధ పార్టీలు,ప్రజాసంఘాలు,ప్రజల నుంచి కమిటీ సభ్యులు నేరుగా అర్జీలను స్వీకరించారు.మైనార్టీ సంక్షేమం,విద్య,ఉపాధి,ఇళ్ల స్థలాలు,మౌలిక వసతులు,ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.అర్జీలను స్వీకరించిన కమిటీ సభ్యులు ప్రతి సమస్యను పరిశీలించి,సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.అర్హులైన మైనార్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు,ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మైనార్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే గ్రీవెన్స్ కార్యక్రమం ఉద్దేశమని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ వర్గాల ప్రతినిధులు,ప్రజాసంఘాల నాయకులు,వివిధ పార్టీల ప్రతినిధులు,ప్రజలు పాల్గొని తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను కమిటీ సభ్యులకు అందజేశారు.

## ప్రధాన శాస్త్రవేత్తగా పదవీ బాధ్యతల స్వీకరణ

డా. గుత్తా నారాయణ స్వామి



**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్** సెప్టెంబర్ 17 మండల పరిధిలోని రేకులకుంట గ్రామ సమీపాన ఉన్న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ప్రధాన శాస్త్రవేత్తగా పదవీ బాధ్యతలు గుప్త నారాయణస్వామి స్వీకరించారు. ఇంతకుముందు వ్యవసాయ పరిశోధనా స్థానం, అనంతపురంలో ప్రధాన శాస్త్రవేత్త అధిపతిగా పనిచేసిన డా. విజయ్ శంకర్ బాబు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి -- మృత్తికా శాస్త్ర విభాగాధిపతి గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డా. గుత్తా నారాయణ స్వామి కి సహచర శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. డా. విజయ్ శంకర్ బాబు నూతన బాధ్యతల్లో విజయవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.